www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 11 జనవరి 2023
5
అన్నమయ్య

క్రీడలకు ప్రోత్సాహకం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని వైఎస్ఆర్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఎ శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణ సమీపంలోని నక్కలవాండ్లపల్లి సమీపంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబంధించి క్షేత్రస్థాయిలో భూమి చదును పనులను వారు సంయుక్తంగా కలిసి పరిశీలించారు. అక్కడ నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు తీరు గురించి అధికారులను కలెక్టర్, ఎమ్మెల్యే అడిగి వివరాలు తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా క్రికెట్ స్టేడియం పూర్తి చేసి అందుబాటులో తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులుకు వారు సూచించారు. భూమి చదును పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, వైఎస్ఆర్ సిపి నాయకులు అలీ నవాజ్ ఖాన్, ఆసీఫ్ అలీఖాన్, బేపారిమహమ్మద్‌ఖాన్, ఎస్‌పి ఎస్ రిజ్వాన్, ఫయాజ్ అహమ్మద్, డిప్యూటీ తహశీల్దార్ రామాంజ నేయులు, మున్సిపల్ డిఇ సుధాకర్ నాయక్, ఎఇ కృష్ణారెడ్డి, ఆర్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

చీకటి జిఒపై హోరెత్తిన నిరసనలు

రాయచోటి : జిఒను రద్దు చేయాలని నిరసన చేస్తున్న నాయకులు

రాజంపేట : జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాష్ట్రంలో సభలు, ర్యాలీలు, రోడ్‌షోలను నిషేధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ-1ని రద్దు చేయాలని మంగళవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన నిరసనలు హోరెత్తాయి. జిఒ ప్రతులను దగ్ధం చేశారు. ఆయా మండలాల్లో రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. రాయచోటి పట్టణంలో మండల ప్రధాన కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి అధ్యక్షతన స్థానిక తాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు మాట్లాడుతూ భావప్రకటనకు అప్రజాస్వామికమైన జిఒను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను, ఉద్యోగుల, కార్మికుల, నిరుద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ వాటి గురించి మాట్లాడిన ర్యాలీలు, సభలు నిర్వహించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు తప్పకుండా పోలీస్ రాజ్యంగా చేయాలని చూస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వ వైఖరి మానుకోవాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలంలో స్వాతంత్రం కోసం పోరాటం చేసిన వారిపై ఈ జిఒను అప్పుడు బ్రిటీష్ ప్రభుత్వం అమలు చేసిందని ఇప్పుడు తన ప్రభుత్వాన్ని కాపాడుకోవటం కోసం బ్రిటిష్ కాలం 1861 నాటి జిఒలను అమలు చేయడం చాలా దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి నియంతృత్వ విధానాల ద్వారా ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగ హక్కులను పూర్తిగా హరించి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో నాయకులు ఖాజాబి, నాగమణి, అరుణ, అమ్ములమ్మ, ప్రవీణ, గ్రామ సేవకులు నర్సింహులు, రామ్మోహన్, భవన నిర్మాణ కార్మికులు రవి, సురేష్ విద్యుత్ కార్మికుల సంఘం నాయకులు నాగేశ్వర గౌడ్ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** పురపాలక కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో కలిసి జిఒ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా నిరసన తెలిపేందుకు రాజ్యాంగం హక్కు కనిపించిందని, కార్మిక, ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. జిఒను రద్దు చేయకపోతే కార్మిక సంఘాలు ఏకమై రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, బాలాజీ, సురేష్, ప్రసాద్, ఓబయ్య, తిరుపాలు, సాలమ్మ, లక్ష్మీదేవి, పి.వెంకటరమణ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** అఖిల భారత సిఐటియు మహాసభలు బెంగుళూరులో ఈనెల 18 నుండి 22 వరకు జరుగుతున్న సందర్భంగా మదనపల్లె సిఐటియు కార్యాలయం ఎదురుగా మంగళవారం సిఐటియు జెండాను సీనియర్ నాయకులు డిఆర్.మధురవాణి ఆవిష్కరించారు. అనంతరం చీకటి, నల్ల చట్టాల జిఒ-1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికవర్గ విముక్తి కోసం పోరాడింది ఎర్ర జెండానే అని చెప్పారు. జగన్ ప్రభుత్వం కార్మికులకు ఉన్న నిరసన తెలియజేయడం, ఊరేగింపులు జరపడం, బహిరంగ సమావేశాలు పెట్టుకోవడం అనే హక్కులను జిఒ-1 ద్వారా కాలరాసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి.రాజేశ్వరి, డి.ప్రభాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి జి.గంగాదేవి, నాయకులు కె.సురేంద్ర, పి.నాగరాజు, రమణ, సులోచన, రమణమ్మ, రెడ్డికుమారి, భాగ్యమ్మ, రెడ్డికుమారి, హుజూరబాను పాల్గొన్నారు. **చిట్వేలి:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు యదురూరి సుజాత, కొత్తనాని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, అంగనవాడి వర్కర్స్ డి.నాగరత్న, డి.రమణకుమారి, పి.లక్ష్మీ కుమారి, సి.శాంతమ్మ, ఆటో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు. **గాలివీడు :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ దైవాదీనంకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఓబులమ్మ, మండల అధ్యక్షులు లక్ష్మీదేవి, విఆర్ఎల సంఘం జిల్లా నాయకులు భోగేశ్వరయ్య ఇరగమ్మ, నారాయణ, వెంకటేష్, విజయ్, చిట్టి, వీఆర్ఏలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, పలువురు పాల్గొన్నారు. రైల్వేకోడూరు రూరల్: స్థానిక టోల్‌గేట్ వద్దనున్న గాంధీ విగ్రహం ఎదుట ఉద్యోగులు, కార్మికులు చీకటి జిఒను రద్దు చేయాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల అధ్యక్షులు పుల్లయ్య, ఉపాధ్యక్షులు లింగాల యానాదయ్య, కోశాధికారి, కరతోటి హరి నారాయణ, అంగనవాడీ యూనియన్ ప్రాజెక్టు కోశాధికారి పద్మావతి, మండల అధ్యక్షులు నిర్మల, ప్రధాన కార్యదర్శి శిరీష, లీలావతి, మైథిలి,వెన్నెల, ఈశ్వరమ్మ, శోభ, మునీంద్ర, జయ కుమారి, విద్యుత్తు కార్మిక నాయకులు అంకయ్య, శంకరయ్య, సుబ్బరాయుడు, వీఆర్ఏ సంఘ నాయకులు లక్ష్మీకర్, కుమార్, ఆటో యూనియన్ నాయకులు, సుబ్బరాయుడు, సుబ్బరామయ్య, ఏపీఎండిసి నాయకులు నరేష్, త్రివేణి నాయకులు, శివశంకర్, శ్రీనివాసులురెడ్డి, శివయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బొజ్జ శివయ్య పాల్గొన్నారు.

మదనపల్లె : రాస్తారోకో చేస్తున్న సిఐటియు నాయకులు

రైల్వేకోడూరు : నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

వైద్య, విద్య రంగాలకు పెద్దపీట

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

వైద్య, విద్య రంగాలకు వైసిపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. మంగళవారం కొత్తపల్లె రెండవ వార్డులోని పూలతోట దళితవాడలో రూ 1.06 కోట్ల నిధులుతో అత్యాధునికంగా నిర్మించిన వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. వేదపండితుల పూజలు, ముస్లిం మత పెద్దల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సదుపాయాలతో పాటు వైద్యాధికారులు, సిబ్బంది తగినంత స్థాయిలో ఉన్నారన్నారు. రాయచోటి పట్టణానికి నాలుగు డాక్టర్ వైఎస్ఆర్ క్లినిక్‌లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రస్తుతం ఒకటి ప్రారంభిస్తున్నామని మిగిలినవి త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. నాడు - నేడు పనులతో ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీని మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలు మార్చిలో పూర్తవుతాయని చెప్పారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. వైద్య రంగంలోరాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోందన్నారు. కార్పొరేట్ కు ధీటుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలను నిర్మిస్తున్నాని చెప్పారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కొత్తపల్లె వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో కలెక్టర్, ఎంఎల్ఎ మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, డిఎంఅండ్‌హెచ్‌ఒ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాష, కౌన్సిలర్ సుగవాసి పద్మావతి, సుగవాసి శ్యామ్, బేపారి మహమ్మద్‌ఖాన్, జమాల్‌ఖాన్, అలీ నవాజ్ ఖాన్, ఫజులాలీ, కొలిమిఛాన్ బాష, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్ హుసేన్, నవరంగ్ నిస్సార్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, అల్తాఫ్, జాఫర్ అలీఖాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, ఆర్ట్స్ శంకర్, అయ్యావారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ,రియాజుర్ రెహమాన్, మున్సిపల్ డిఇ సుధాకర్‌నాయక్, ఎఇ కృష్ణారెడ్డి, ఆర్ఐ మల్లికార్జున, జావిద్, అమీర్, కొత్తపల్లి ఇంతియాజ్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ గిరీషా పిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్‌పితో కలసి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య నూతన జిల్లాలో గత ఏడాది ఆగస్టు 15న మొదటిసారిగా నిర్వహించిన భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో బాగా నిర్వహించారని, అలాగే ఈసారి కూడా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ జెండా ఎగరవే యుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, తాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితరంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. 26న ప్రతి సచివాలయంలో జాతీయ జెండా ఎగురవేసేలా తగు ఉత్తర్వులు జారీ చేయాలని డిఆర్‌ఒకు సూచించారు. అధికారులందరూ సమన్వయ స్ఫూర్తితో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎస్‌పి ఆకాంక్షించారు. స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో గత ఆగస్టులో నిర్వహించిన వేడుకల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ పరంగా తీసుకోవలసిన అన్ని చర్యలను పట్టిష్ట వంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, ఆర్డీవో రంగస్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

'నెలలోగా క్వారీలను పునరుద్ధరించాలి'

ప్రజాశక్తి రాయచోటి

జిల్లాలో పనిచేయని క్వారీలను వచ్చే నెల లోగా పునరుద్ధరించాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో పని చేయని క్వారీలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం307 క్వారీలు ఉన్నాయన్నారు. ఇందులో 72 క్వారీలు పనిచేయనివి ఉన్నాయని వాటిని పునరుద్ధరించాలని సూచించారు. క్వారీలను లీజుకు తీసుకున్న లీజుదారులు బాగా పనిచేయాలన్నారు. క్వారీలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత మైన్స్ అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. క్వారీ నిర్వహణకు ముఖ్యంగా ఇసి పర్యావరణ పత్రం, సిఎఫ్ఇ వంటి అనుమతులకు సంబంధించిన సమస్యలుంటాయని వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మైన్స్ అండ్ జియాలజీ డిడి వెంకటేశ్వర రెడ్డి, ఏడిలు రవిప్రసాద్, వేణుగోపాల్, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ జయరాజు, క్వారీ లీజుదారులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో 'ఆదిత్య' విద్యార్థికి గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక సిఎస్ఇ రెండవ సంవత్సరం విద్యార్థిని పి.శమిత జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ జమ్మూ కాశ్మీర్‌లో గత ఏడాది డిసెంబర్ 31 నుంచి జనవరి రెండో తేదీ వరకు జరిగిన మార్షల్ ఆర్ట్స్ పోటీలు జాతీయ స్థాయిలో నిర్వహించారనిమ పేర్కొన్నారు. అందులో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఆటగాళ్లు పాల్గొనట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని పి.శమిత పాల్గొన్నారు. ఈ పోటీలలో రెండు విభాగాలలో కూడా స్వర్ణ పథకం గెలుపొందినట్లు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని కళాశాల సెక్రటరీ మరియు చైర్మన్ ఆర్. రామ్మోహన్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సతీష్ బాబు, సిఎస్ఈ విభాగం హెచ్‌ఒడి కె.లక్ష్మయ్య అభినందించారు.

ప్రతి ఒక్కరూ సామాజిక సేవకు తోడ్పడాలి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రతి ఒక్కరూ సామాజిక సేవకు తోడ్పడాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ పేర్కొన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లయన్ కూన విజయ్ కుమార్ ఆర్థిక సౌజన్యంతో సాయి ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుకుంటున్న చరణ్ అనే విద్యార్థికి రూ.5 వేల అందజేశామన్నారు. ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తే వారు చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరగలుగుతారని తెలిపారు.అనంతరం దాత లయన్ కూన విజయ్ కుమార్ మాట్లాడుతూ తన వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే మొదటి సంవత్సరం చదువుకుంటున్న చరణ్ అనే విద్యార్థికి తన వంతుగా నగదు అందజేశామని చెప్పారు. రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ కె కిషోర్, భాను ప్రకాష్, అఖిల్, హరి పాపులర్ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆదిల్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్ ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. లో ఓల్టేజ్ సమస్యతో అల్లాడుతున్నామని, నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని గతంలో గడపగడపకు కార్యక్రమంలో స్థానికులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. వారి అభ్యర్థనను మన్నించి ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించి నేడు ప్రారంభించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు ఫయాజ్ బాష, ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్, ఫయాజ్ అహమ్మద్, ఎస్‌పిఎస్ రిజ్వాన్, హజరత్ ఖాదర్ వలీ, ఎపి ఎస్‌పిడిసిఎల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రైతులకు సూచనలు ఇస్తున్న రమాదేవి

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రతి ఒక రైతూ ప్రకృతి వ్యవసాయం చేసి తద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని ప్రకృతి వ్యవసాయ శిక్షకులు రమాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో మంగళవారం మహిళా రైతు గీత అరటి సాగు చేస్తున్న పంట పొలంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా రైతు తన పొలంలో తన పంటకు ఏ తెగుళ్ల, వైరస్‌లు, చీడలు వంటి ఏ సమస్య వచ్చినా రైతే స్వయంగా కషాయాలు తయారు చేసుకుని పిచికారి చేసే విధంగా ఎఫ్ఎఫ్ఎస్‌లో శిక్షణ తీసుకుని దిగుబడి సాగు చేసే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు రసాయనాలు వాడకుండా ప్రక ృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలన్నదే ఈ ఎఫ్ఎఫ్ఎస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి రైతు తన పొలంలో తానే శాస్త్రవేత్త అవ్వాలని అన్నారు. ప్రక ృతి వ్యవసాయం ద్వారా రైతులకు ఖర్చులు తగ్గి, పంట ఆదాయం పెరిగి ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని.. తద్వారా రోగాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఎఫ్ఎఫ్ఎస్ శిక్షణలో ప్రకృతిక వ్యవసాయం చేసే రైతులు, రసాయనాలు ద్వారా పంట సాగు చేసే రైతులు కలిపి 25 మందితో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ తీసుకున్న రైతులు ఇతర రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇదే ఎఫ్ఎఫ్ఎస్ ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ మైదానంలో ముందస్తు సంక్రాంతి పండగ సంబరాలు నిర్వహించారు. మంగళవారం జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేనకు ఆయన సతీమణి శృతి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు మహిళా పోలీసులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శిరీష సతీమణి స్నేహ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పండగ సందర్భాలలో పని ఒత్తిడి ఉన్న మిగిలిన సమయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ముత్యాల గొబ్బెమ్మలు, ముగ్గుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయని, ఇప్పటి తరం వారికి అలాగే భావితరాలకు హరిదాసులు, గంగిరెద్దులు, భోగి మంటలు తెలియకుండా పోతున్నాయని వాటిని అందరికీ తెలియజేయాలని అన్నారు. రంగుల ముగ్గులు ప్రదర్శన చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండగ కుటుంబ సభ్యులతో ఆనందాలతో జరుపుకోవాలని కోరారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సబ్ డివిజన్ డి.ఎస్.పి సతీమణి, ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పి సతీమణి, వివిధ పోలీసు శాఖ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న డిఎస్‌పి శ్రీధర్

క్రీడలతో మానసిక, శారీరక దారుఢ్యం

- వాలీబాల్ పోటీల ప్రారంభంలో డిఎస్‌పి శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

మానసిక, శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహపడతాయని డిఎస్‌పి శ్రీధర్ అన్నారు. మంగళవారం జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్ర, వీఆర్డీఎస్ సంస్థ సంయుక్తంగా సాయి ఇంజినీరింగ్ కళాశాలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను డిఎస్‌పి శ్రీధర్, కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి బాగా తోడ్పడుతాయని ఇటు మానసికంగా ఎదుగుదలకు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా తొమ్మిది టీంలు పాల్గొన్నాయి. గెలుపొందిన విజేతలకు డిఇఒ రాఘవరెడ్డి చేతుల మీదుగా సాయి కాలేజ్ టీంకు రూ.3 వేల నగదు బహుమతి, ద్వితీయ బహుమతిగా గాలివీడు ఆర్ఆర్ కాలేజ్ టీంకు రూ.2 వేల నగదుతో పాటు షీల్డ్, మెడల్స్, ప్రసంశాపత్రం అందచేశారు. అనంతరం డిఇఒ రాఘవరెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడకారుల్లో చైతన్యం తేవడానికి నెహ్రూ యువకేంద్రం వారు ఈ క్రీడలు నిర్వహించడం అభినందదగ్గ విషయమన్నారు. వీఆర్డీఎస్ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మాట్లాడుతూ నెహ్రూ యువకేంద్రం ప్రోత్సహంతో నేడు గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఏంతో మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తూ గ్రామీణ ప్రాంతాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్నారన్నారు. అనంతరం వీఆర్డీఎస్ సురేంద్రారెడ్డి, డిఇఒ రాఘవరెడ్డి, సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, సూర్య ఎడిటర్ నారాయణ, మాధురి స్కూల్ కరెస్పాండంట్ సుధాకర్లను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర సిబ్బంది వెంకటేస్వర్లు, బాలాజీ, టోర్నమెంట్ ట్రైనర్ గౌస్, రామంజులు, ఫయాజ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

'రాజుకు హాని జరిగితే తీవ్రపరిణామాలు'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు హాని జరిగితే రాష్ట్రంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చలో కావలి కార్యక్రమానికి వెళుతున్న ఎంఎస్ రాజును పోలీసులు అర్ధరాత్రి సమయంలో రౌడీల్లా వ్యవహరించి వింజమూరు వద్ద ద్విచక్ర వాహనాలను అడ్డుపెట్టి అరెస్టు చేయడంతో పాటు ఇప్పటికీ ఆయన ఆచూకీ తెలపకపోవడం పోలీసుల, ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. పోలీసులు, ప్రభుత్వం రాజు ఆచూకీ ఎక్కడో తెలపాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి తెరలేపుతామని హెచ్చరించారు. ఆయనకు ఏదైనా హాని జరిగితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి బాధ్యత వహించాలని హెచ్చరించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- రైల్వే కోడూరు రూరల్

మండలంలోని ఆర్.రాచపల్లి, ఉర్లగడ్డపాడు, ఉర్లగడ్డపాడు ఎడబ్ల్యు, ఆశాది హెచ్ డబ్ల్యు, అయ్యవారిపల్లి, అయ్యవారిపల్లి హెచ్ డబ్ల్యు, పొట్టిరాజుగారిపల్లి, ఎస్ఆర్ కం[్రీగా, సురపురా పల్లి అంగన్వాడీ కేంద్రాలను రైల్వేకోడూరు సిడిపిఒ రాజేశ్వరి ఆకస్మిక తనిఖీలు చేశారు. తనిఖీలలో ప్రధానంగా ప్రీస్కూల్ హాజరు, మెనూ ప్రకారం వంట, ప్రీస్కూల్ కార్యక్రమాలు అమలు, అంగన్వాడీ పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహార పంపిణీ, రికార్డ్స్ నిర్వహణ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ స్కూల్స్ పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోషకాహార లేమితో ఉన్న ప్రీస్కూల్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధతో సిబ్బంది వ్యవహరించాలని తెలిపారు.తనిఖీలలో సిడిపిఒతో పాటుగా సెట్టిగుంట, బుడుగుంటపల్లి సూపర్వైజర్ ఎం.గుణవతి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిడిపిఒ రాజేశ్వరి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి

లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయండి

ప్రజాశక్తి-వీరబల్లి

జగనన్న కాలనీల లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా కానీ, సమాఖ్యల ద్వారా గానీ రుణాలు మంజూరు చేయాలని ఎంపిడిఒ మధుసూదన్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన విఒఎల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లు మంజూరై కట్టుకొనడానికి ఆర్థిక ఇబ్బందులున్న వారికి బ్యాంక్ లేదా సమాఖ్యల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. సమాఖ్యల సిబ్బంది మీ పరిధిలోని లబ్ధిదారులతో కలిసి వారికి కావాల్సిన ఆర్థిక, ఆర్థికేతర విషయాల్లో అవగాహన కల్పించాలన్నారు. హౌసింగ్ ఎఇ వెంకటేష్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇల్లు కల్పించే బాధ్యత విఒ సిబ్బంది తీసుకోవాలని, ఇల్లు నిర్మించుకునే వారికి ఆర్థిక చేయూత కల్పించడం వల్ల మన లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎపియం ఖాదర్‌వలి, స్త్రీనిధి మేనేజర్లు రెడ్డెయ్య, సుధీర్, సమాఖ్య అధ్యక్షురాలు జమీల, సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

లోన్‌యాప్స్ మోసాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

లోన్ యాప్ ఉచ్చులో పడొద్దు : ఎస్ఐ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

లోన్ యాప్‌ల ఉచ్చులో పడి, మీతోపాటు స్నేహితులను, బంధువులను చిక్కుల్లో పడేయవద్దని ఎస్ఐ రామ్మోహన్ ఆటో డ్రైవర్లకు సూచించారు. మంగళవారం పట్టణంలోని కొండ కళ్యాణ్‌మండపంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ బాధితులకు అండగా పోలీస్ శాఖ ఉంటుందన్నారు. బాధితులు తక్షణం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు గానీ, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9121100658కు గానీ లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్పి ఆదేశాలు మేరకు ప్రజల బలహీనతలను ఆసరాగా తీసుకుని ఆన్ లైన్, ఇన్‌స్టెంట్ లోన్ పేరిట రుణాలిస్తామంటూ మాయమాటలు చెప్పే మోసగాళ్ల బారిన పడవద్దన్నారు. అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది ఆటోయూనియన్ మండల ప్రధాన కార్యదర్శి కుడుము శరత్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా కె.రవిశంకర్

ప్రజాశక్తి-వీరబల్లి

చైర్మన్‌గా ఎంపికైన కోటగుంట రవిశంకర్

రాజంపేట రెవెన్యూ డివిజన్ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా మండ లంలోని సంగంవారిపల్లి పంచాయతీ గ్రందేవాండ్ల పల్లెకు చెందిన బిసి నాయకుడు కోట గుంట రవిశంకర్‌ను నియమిస్తూ వైసిపి నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి చొరవ చూపడంతోఈ పదవి తనకు దక్కిందని రవిశంకర్ తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మేడాకు కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

ఎంపిడిఒ ఆదేశాలు బేఖాతర్

ప్రజాశక్తి-గాలివీడు

పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురికికాలువలపై ఎటువంటి అక్రమనిర్మాణాలు గానీ, మురికాలపై వాహనాలుగానీ , దుకాణాలగానీ, దుకాణ వస్తువుల కూడా ఉంచరాదని ఎంపిడిఒ శేఖర్ నాయక్ వ్యాపారస్తులకు ఆదేశించారు. ఆయన ఆదేశాలను వ్యాపారస్తులు బేఖాతర్ చేస్తున్నారు. ఏకంగా బస్టాండులో, అటు రోడ్డును, కాలువను ఆక్రమించి పుచ్చ కాయలు ఉంచి కాలువను, రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారు. వీటిపై ఎంపిడిఒ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

ఎస్ఐ మైనుద్దీన్‌కు మెమోంటో అందజేస్తున్న సమ్మెట శివప్రసాద్

క్రీడలతో శారీరక దృఢత్వం

ప్రజాశక్తి-నందలూరు

క్రీడల ద్వారా క్రీడాకారులు శారీరక దృఢత్వంగా ఉంటారని ప్రతి ఒక్కరూ ఆటలు ఆడటం ద్వారా ఇది సాధ్యపడుతుందని ఎస్ఐ మైనుద్దీన్ అన్నారు. మంగళవారం స్థానిక క్రీడా మైదానంలో చమర్తి జగన్మోహన్ రాజు సహకారంతో మాజీ సర్పంచ్, టిడిపి బిసి సెల్ స్టేట్ సెక్రటరీ సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పోలీసులు తరపున ఆయన ఈ క్రీడల్లో పాల్గొన్నారు. దేహదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంత దోహదపడతాయని చిన్నతనం నుండి ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటీతత్వం అలవడుతుందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ లెవెన్స్ తరపున ఆడిన పోలీసు క్రీడాకారులందరికీ మొమెంటో అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నిర్వాహకులు మహేష్, తోట శివశంకర్, సమ్మెట ఉమామహేష్, కొండిశెట్టి సుదర్శన్, మాడపూరి శ్రీరాములు, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను పూర్తిచేయండి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని గువ్వల చెరువు కసిరెడ్డిగారిపల్లె పంచాయతీలకు సంబంధించిన జగనన్న కాలనీలోని పక్కా గృహాలను రామాపురం మండల అభివృద్ధి అధికారి హైదర్‌వలి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ జగనన్న పక్కాగ్రహాలను వెంటనే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంటికి సంబంధించిన బిల్లులు లబ్ధిదారులకు త్వరగా అందుతాయని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఎంపిటిసి మౌలాలి పాల్గొన్నారు.

పక్కా గృహాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ హైదర్ అలీ

ఉపాధి పనులను పరిశీలించిన పీడీ

పెద్దమండ్యం-ప్రజాశక్తి

మండలపరిధిలోని గుర్రంవాండ్లపల్లి గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి పనులను మంగళవారం డ్వామా పీడీ మద్దిలేటి పరిశీలించారు. గుట్టకిందపల్లి తండా గ్రామ ప్రజలు ఏర్పాటు చేసుకున్న వృక్ష పెంపకాలను పరిశీలించారు. బంజరభూమిలో ఉపాధిహామీపథకం ద్వారా జరిగిన పనులు గురించి చర్చించి తెలుసుకున్నారు. అడవికి అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సలహాలు ఇచ్చారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - బి.కొత్తకోట

పట్టణంలోని భవిత కేంద్రంలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ఎంఇఒ రెడ్డి శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్రంలోనికి బసవన్నలు, కోడి పుంజులను తీసుకొచ్చి పండగ విశిష్టతను చిన్నారులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంక్రాంతిని ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. రైతులు తాము పండించిన పంటలను ఇళ్లకు ఆనందంగా తీసుకెళ్తారన్నారు. పిల్లలు,పెద్దలు సాంప్రదాయ దుస్తులు ధరించి, పిండివంటల రుచిని చూసా_రన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. **పీలేరు :** ఈనెల 14న పీలేరు వేర్ హౌస్ గోదాము ప్రాంగణంలో పీలేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు సదాశివరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సాంప్రదాయ ఆటలైన కబడ్డీ, ముగ్గులు, గాలి పటాల పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మహేష్ గుప్త, ట్రెజరర్ ఈశ్వర్‌రెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కుష్టి వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

కుష్టు రోగులకు అవగాహన

ప్రజాశక్తి -కలకడ

మండలములోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్టు వ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారులు కిషోర్‌కుమార్‌రెడ్డి, జోహార్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లెప్రసి డిఫార్మేటివ్ కేసులకు ప్రతి నెల10వ తేదీన ప్రాథమికఆరోగ్య కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కుష్టువ్యాధి గ్రస్తులు చేతులు, కాళ్ల టబ్బులో నానబెట్టి ఇటుక రాయతో రుద్ది మర్ధనం చేయడం వలన చర్మం చాలా మృదువుగా వస్తుం దని తెలిపారు. ఆయిలింగ్ చేయ వచ్చునని ఈ విధంగా చేయటం వలన వారి పాదాలు చేతులు మృదువుగా ఉండి నడుచుటకు ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచించారు. రోగులకు బ్యాండేజ్‌క్లాత్‌కాటన్, మం దులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ, జి జయరామయ్య, పిహెచ్ఎన్ సుబ్బరత్నమ్మ, సూపర్వైజర్ ముజీబ్ భాష, ఆరోగ్య కార్యకర్త వాణి, ఆశా కార్యకర్తలు గురుశాంత, కుమారి పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

ప్రజాశక్తి - రామసముద్రం

రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలో ఎటువంటి కోడి పందెలు, పేకాట ఆడకూడదని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. గతంలో పేకాటలు, కోడిపందాలు ఆడిన జూదరులను మండల తహశీల్దార్ విశ్వేశ్వర శాస్త్రి సమక్షంలో బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సాంకేతిక విద్యనందించడమే లక్ష్యం : ఆర్‌జెడి

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మౌలిక వసతులు కల్పించి సాంకేతిక సొబగులతో ప్రభుత్వ పాఠశాలవిద్యను తీర్చిదిద్దడమే కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం శ్రీలక్ష్యమని పాఠశాల ఆర్‌జెడి యం.వి.కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఎపిమోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందడానికి, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల సక్రమ అమలుకు పాఠశాలలపై విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా తమ పాఠ్యాంశాలకు సంబంధించి పాఠ్యప్రణాళిక, టీచింగ్ డైరీని కలిగి ఉండాలన్నారు. తమ సబ్జెక్టులకు సంబంధించి ప్రతివిద్యార్థి చేత వర్క్‌బుక్ పూర్తి చేయించాలని అన్నారు. నోట్‌బుక్స్ విద్యార్థులు రాశారా లేదా పరిశీలించి తప్పనిసరిగా సంతకం చేయాలన్నారు. ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్ష పత్రాలను దిద్ది పర్సనల్ మార్క్స్ రిజిస్టర్‌లో వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా పరీక్షలలో విద్యార్థులు చేసిన తప్పులను తెలియజెప్పి సరిదిద్దాలన్నారు. ప్రతివిద్యార్థి పాఠశాలకు వచ్చే టప్పుడు తప్పనిసరిగా జగనన్న విద్యా కానుక, బ్యాగ్ వంటివి తప్పక కలిగి ఉండాలన్నారు. జగనన్న గోరుముద్దకు సంబంధించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందేలా చూడాలన్నారు. నాడునేడు ఫేజ్-1 స్కూల్స్‌లో తాగునీటి ప్లాంటు పని చేసే విధంగా చూసుకోవాలని సూచించారు.

సాఫ్ట్‌బాల్ జట్టుకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-పుల్లంపేట

జాతీయ జట్టుకు ఎంపికైన ఆయుఫా

మండల పరిధిలోని టీకమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని ఆయుఫా జాతీయ సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యు రాలు కె.సబిత, ఫిజికల్ డైరెక్టర్ అబ్దుల్‌కరీం తెలియ జేశారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి ఆల్ రౌండ్ ప్రతిభతో జాతీయ జట్టుకు ఎంపికైందని వారు తెలియజేశారు. త్వరలో జరగబోయే పోటీలలో రాష్ట్రం తరపున పాల్గొననుందని తెలియజేశారు. ఈసందర్భంగా ప్రధా నోపాధ్యాయురాలు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిఒక్కరూ రాణించాలని ముఖ్యంగా మహిళలు క్రీడల్లో రాణించడం ఆనందించాల్సిన విషయమని జాతీయ జట్టుకు ఎంపికైన ఆయుఫా అక్కడ కూడా మంచిగా రాణించి పాఠశాలకు జిల్లాకు మండ లంకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె తెలియ జేశారు. అలాగే పాఠశాల విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ వారికి అన్ని విధాల శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్ అబ్దుల్ కరీంను ఆమె అభినందించారు.

ఇసుక తరలిస్తే కేసులు : ఎస్ఐ

ప్రజాశక్తి- బి.కొత్తకోట

దేవాదాయ భూముల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రామ్మోహన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా మండలంలోని ఆలేటివారి పల్లి వద్ద దేవాలయ భూముల్లో కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తూ ఇసుకను తరలించే వారన్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని అందిన ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నామన్నారు.అక్కడ మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన ఒక ట్రాక్టర్,బాలసాని వారిపల్లెకు చెందిన మరో వ్యక్తి చెందిన ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సీజ్‌చేసి స్టేషన్‌కి తరలించామన్నారు. దేవాలయ భూముల్లో ఇసుకను తరలించే అంశంపై ఇక్కడ దేవాలయ అధికారులు దేవాదాయ శాఖకు, కలెక్టర్‌కు, ఎస్‌పికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తాము ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఉంచా మన్నారు. ఇసుక తరలించే ట్రాక్టర్లు రెండోసారి పట్టుబడితే విడుదల చేసే అవకాశం ఉండదని, అదేవిధంగా తరలించే వారిపై, ట్రాక్టర్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భవన,ఇళ్ల నిర్మాణాలకు ఇసుక అవసరమైతే తహశీల్దార్ అనుమతితో ఇసుకను పొందవచ్చునన్నారు.అంతేకాకుండా పిటిఎం మండలం టి.సదుం వద్ద ప్రభుత్వం ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసిందని, అవసరమైన వారు అక్కడ ఇసుకను పొందవచ్చుని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా దేవాలయ భూముల్లో ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

సాయి వికాస్‌రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్‌చైర్మన్ ముక్కాసాయివికాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఓబులవారిపల్లెలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో మంచి ప్రతిభా పాఠాలను చాటుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు తగిన ప్రోత్సాహక బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. కావున క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, సర్పంచ్ శ్రీధర్, విష్ణువర్ధన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమణ రాజు,విజయ్, విజయ్ క్రికెట్ జట్టు పాల్గొన్నారు.

నేటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు

రామసముద్రం : రామసముద్రం టౌన్ పరిధిలో బుధవారం నుండి ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించడానికి రోజుకో ప్రక్కన ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. దుకాణాదారులు తమ అంగళ్లకు వ్యాపార నిమిత్తం వచ్చు వాహనదారులకు తెలియచెప్పి ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహనాలను నిలిపేటట్లు చూడాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లైతే సదరు దుకాణాదారులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతపై ప్రత్యేకదృష్టి పెట్టాలని పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఇస్లాంపురంలో ఆయన అధికారులతో కలిసి పర్యటించార. అలాగే అక్కడున్న ఉన్న కాలువ వ్యర్థాలను తీసేయించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ మురళీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

పులివెందుల రూరల్ : కడప నగరంలో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాసులరెడ్డి కోరారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారన్నారు. అత్యంత ప్రాధాన్యతగల ఈ సమావేశానికి పులివెందుల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలను సమీకరించినట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ, అను సరించాల్సిన పద్ధతులు వంటి అంశాలపై కార్యకర్తలకు దశదిశ నిర్దేశిస్తారన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రొద్దుటూరు : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎపియంటిఎఫ్ ముందుంటుందని నడింపల్లి మున్సిపల్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పద్మావతి తెలిపారు. ఎపియంటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో ఆ యూనియన్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపియంటిఎఫ్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రఫీఉద్దీన్, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆనీస్‌హుశేన్, మోహన్‌రెడ్డి, కుళ్లాయప్ప, మధుసూదన్‌రెడ్డి, గంగాదేవి, సుజాత పాల్గొన్నారు.

సమాజాన్ని సన్మార్గం వైపు నడిపించాలి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ప్రతి ఒక్కరూ సమాజాన్ని సన్మార్గంవైపు నడిపించాలని ఆధ్యాత్మిక ప్రబోధకుడు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి సూచించారు. సచ్చిదానందస్వామి ప్రొద్దుటూరుకు వచ్చిన సందర్భంగా మంగళవారం ప్రముఖ చిత్రకారుడు సేవ్ గర్ల్ ఛైల్డ్ లోగోతో రామాంజనేయరెడ్డి స్వీయ చిత్రపటాన్ని చిత్రీకరించి స్వామికి బహూకరించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వరుణ్‌కుమార్‌రెడ్డి, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, సాదు పద్మభూషణ్, నారాయణ, ఆర్టిస్ట్ కుమారి ప్రసన్న పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్ ధనుంజయులు

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-బి.కోతకోట

ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు చక్కని వేదికలని బి.కొత్తకోట తహశీల్దార్ ధనుంజయులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోటావూరు పంచాయతీ, చౌటకుంటపల్లి సమీపంలోని ముది వేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద గ్రామసభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే సభ దృష్టికి తీసుకవస్తే సమస్యల పరిష్కారం సులభతరమవు తుందన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేకచొరవ చూపుతున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూసిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు

ప్రజాశక్తి-వీరబల్లి

వీధిలైట్లకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్

మండలంలోని మట్లి పంచాయతీ తోగటపల్లిలో సర్పంచ్ నాగార్జునచారి ఆధ్వ ర్యంలో వీధి దీపాలకు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత కాలంగా వీధిలైట్లు చెడిపోయి రాత్రుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిం దన్నారు. వెంటనే సొంత నిధులతో వీధి లైట్లకు మర మ్మతులు చేయించినట్లు చెప్పారు. గ్రామంలో మౌలిక వసతుల గురించి ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి వచ్చిన వెంటనే సమస్య పరి ష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు.

నేడు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-సుండుపల్లె

మండల పరిధిలోని స్థానిక శ్రీరామ్‌నగర్‌లోని మాధురి స్కూల్‌లో ముగ్గులు పోటీలు నిర్వహించినట్లు ఆ పాఠశాల కస్పాండెంట్ తెలిపారు. బుధవారము ఉదయం 9 గంటల నుండి 11 గంటలు వరకు పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 3000రూపాయలు, మూడో బహు మతి 1500బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పోటీకి ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. **నందలూరు :** మండల లోని మహిళలు, యువతులు, విద్యార్థినిలకు ఉదయం 9:30 గంటలకు, సంతూర్ సోప్స్ సౌజన్యం తో గొబ్బిళ్ళ అక్షర పబ్లిక్ పాఠశాల నందు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించబడును అని డిస్ట్రిబ్యూటర్ ఖలీద్ (ఫయాజ్), కరస్పాండెంట్ శ్రీనాథ్ లు తెలియజేశారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల తో పాటు10 కన్సోలేషన్ బహుమతులు అందిస్తామన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ఒక గిఫ్ట్ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరు ముగ్గుపిండి,రంగులు తెచ్చుకోవలెను అని తెలియజేశారు.

మండల అభివృద్ధికి సహకరించాలి : ఎంపిపి

కలకడ : కలకడ మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ కోరారు. మంగళవారం కలికిరికి విచ్చేసిన ఎంపీని ఎంపిపి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలకడ మండలం వెనుకబడిన ప్రాంతంగా ఉన్నందువల్ల మా మండలానికి ఎంపీ గ్రాండ్స్ కింద నిధులు కేటాయించి మండల అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించి మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాన న్నారు. కార్యక్రమంలో కలికిరి మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్ రవి కుమార్‌రెడ్డి, ఆర్‌సిపి సీనియర్ నాయకులు రవికుమార్ ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ హిందీ దినోత్సవం

పుల్లంపేట : మండల పరిధిలోని టి.కమ్మపల్లి పరిషత్‌ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్‌సర్తాజ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.బబిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు మన జాతీయ భాష అయినటువంటి హిందీని ప్రపంచవ్యాప్తంగా హిందీ దినోత్సవంగా జరుపుకోవడం మన భారతీయుల గర్వకారణం అన్నారు. హిందీ భాష కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉందన్నారు. ప్రపంచంలోహిందీ పరీక్షలలో ప్రతిభ బహుమతులు కనబరిచిన విద్యార్థులకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలకంఠేశ్వర రాజు, సుధాకర్, అబ్దుల్ కరీం, హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఎంపిడిఒకు గాయాలు

ప్రజాశక్తి-రామాపురం

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి మండలంలోని గువ్వల చెరువు ఘాట్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాయచోటి ఎంపిడిఒ మల్‌రెడ్డికి గాయాలైనట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులకు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రాయచోటిలో ఎంపిడిఒగా పనిచేస్తున్న మల్‌రెడ్డి రోజువారి విధులు భాగంగా కారులో కడప నుంచి రాయచోటికి వస్తుండగా కడప-రాయచోటి మార్గమధ్యంలోని గువ్వలచెరువు ఘాట్‌లో రోడ్డుకు అడ్డంగా వచ్చిన కోతిని తప్పించబోయి కారు అదుపుతప్పి బోల్తా పడటంతో ఎంపిడిఒకు గాయాలయ్యాయని తెలిపారు. పెట్రోలింగ్ సిబ్బంది హుటాహుటిన 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-రామసముద్రం

పేకాట స్థావరాలపై మంగళవారం సాయంత్రం ఎస్ఐ రవీంద్రబాబు, సిబ్బంది దాడులు చేసి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సీతారగానిపల్లి గ్రామసమీపంలో రామిరెడ్డి చింతతోపులో పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను అదు పులోకి తీసుకుని వారివద్ద నుండి రూ.5100 రూపాయలు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆవుల అపహరణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ములకలచెరువు

మండల పరిధిలోని వేపూరికోట పంచాయతీ, ఆర్ఎస్.కొత్తపల్లెకు చెందిన రఘునాథకు చెందిన రెండు జెర్సీఆవులు చోరీకి గురయ్యాయని మంగళవారం ములకలచెరువు పోలీసులకు పిర్యాదు చేశారు. తన ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డులో ఆవులు కట్టేసి సోమవారం రాత్రి పడుకొని తెల్లవారిజామున పాలు పితికేందుకు ఆవులను చూడగా ఆవులు లేకపోకవడంతో చుట్టు పక్కల గాలించానని, ఎటూ తెలియకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చోరీకి గురైన ఆవుల విలువ సుమారు రూ.150000లు ఉంటుందని బాధితులు తెలిపారు. ఆవులు చోరీకి గురి కావడంతో తన జీవనాధారం కోల్పోయానని ఫిర్యాదులో పేర్కొన్నారు.